సత్యమేవ జయతే
సాక్షి

Date: 11/12/2017
Page No: 03

# ఉన్నత విద్యకు అంతర్జాతీయ హంగులు

- విశాఖ ఐఐఎంకు మరిన్ని సదుపాయాలు
- దేశంలోని అత్యుత్తమ సంస్థల్లో ఒకటిగా గుర్తింపు
- రాష్ట్రాభివృద్ధిలో కీలక భూమిక నిర్వహించే అవకాశం
- ఐఐఎంవీ లోగో ఆవిష్కరణలో మంత్రి గంటా



ఐఐఎం లోగోను ఆవిష్కరించిన మంత్రి గంటా శ్రీనివాసరావు

**ఏయూక్యాంపస్(విశాఖ తూర్పు):** రాష్ట్రంలో ఉన్నత విద్యను అంతర్జాతీయ ప్రమాణాలతో అందిస్తున్నట్టు రాష్ట్ర మానవ వనరుల శాఖమంత్రి గంటా శ్రీనివాస రావు అన్నారు. ఆదివారం ఐఐఎం విశాఖ క్యాంపస్‌లో సంస్థ లోగోను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సంస్థ విలువలు, దృక్పథాలను లోగో ప్రతిబింబిస్తోందని చెప్పారు. సంస్థకు మంచి గుర్తింపును అందించే విధంగా లోగో ఉందన్నారు. ఐఐఎంకు మూడు ప్రత్యేకతలు ఉన్నాయని వివరిస్తూ, విశాఖ నగరంలో ఏర్పాటు కావడం, తక్కువ సమయంలో ప్రపంచ స్థాయి మౌలిక వసతులను ఏర్పాటు చేయడం, 20 రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు అత్యున్నత నాణ్యత కలిగిన మేనేజ్‌మెంట్ విద్యను అందుకోవడం ఇక్కడి ప్రత్యేకతలని చెప్పారు. దేశంలో అత్యున్నత విద్యా సంస్థలో ఐఐఎం విశాఖ ఒకటిగా నిలుస్తోందన్నారు. ఇప్పటికే తొలి బ్యాచ్ విద్యార్థులు ప్రముఖ సంస్థలలో పూర్తిస్థాయిలో ఉపాధి అవకాశాలను పొందారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ఐఐఎం కీలక భూమిక పోషించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రెండేళ్లలో గంభీరంలో ఐఐఎంకు పూర్తిస్థాయి క్యాంపస్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మిస్తామని తెలిపారు. ఐఐఎం సంచాలకులు ఆచార్య ఎం.చంద్రశేఖర్, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యురాలు ఉమా సుధీంద్ర, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు పాల్గొన్నారు.

**లోగో ప్రత్యేకత**

దేశవ్యాప్తంగా వివిధ సంస్థలు లోగో డిజైనింగ్‌లో పోటీ పడగా, లిట్మస్ సంస్థ తయారు చేసిన లోగో, ట్యాగ్‌లైన్‌లను ఐఐఎం బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఆమోదించారు. ఐఐఎం విద్యార్థులు ఉదయించే సూర్యునిలా ప్రకాశవంతమైన భవిష్యత్తును అందుకోవాలని కాంక్షించే విధంగా ఈ లోగోకు రూపకల్పన చేశారు.